విశాలాంధ్ర సాహితీ స్రవంతి

చరిత్ర హీనులు

శ్రీ నీలావు సుధాకరరావు

కూలిడబ్బు
బొడ్డు దోపి
పడుచుపిల్ల
కూలి దొకటి
ఆడుకుంటూ
పాడుకుంటూ
వెళ్లుతోంది
పొలాలంట.

కూలిడబ్బు
బావ కిచ్చి
వాడి మెప్పు
పొందాలని
చింతకాయ
నములుకుంటూ
పొగరుమోతు
కూలిపిల్ల
గెంతుకుంటు
పోతోంది.

పడుచుపిల్ల
వళ్లుమాసి
మతిపోయిన
భూస్వామికి
ఆ వయసును
పొందాలని
కలిగిందోక
కోరిక.

ఎత్తువేసి
దారికాసి
ఒక్కసారి
మీదపడగ
ఛెళ్లుమంది
వాడ్ని చెంప!

రగుల్కొన్న
ఉక్రోషం
పగబూనిన
కామోద్రేకం
బలిగొన్నది
ఆ వనితను.
బలవంతపు
బాహువులలో
బందీయై
అరచింది!

కామం కాటేసింది!
మానం పోయింది!
కులటయి పోయింది!
కాలం తీర్చింది!

దొంగ గుంట
చప్పుడైంది
గడ్డివాము
మీదనుంచి
దుల్లుకుంటు
లేచినాడు

అప్పుడుతో
తిరిగిందని
అనుమానపు
దాని బావ
పీక నులిపి
చంపాడని
ఊరంతా
గోల! గోల!
గోల! గోల!

పైసలతో
కల్పించిన
సాక్ష్యాలే
నిజమ టూ
జైలు శిక్ష
వేసినారు
నూరేండ్లూ
నిండుగా!

గడ్డివాము
క్రిందపడిన
కూలిడబ్బు
ముప్పావులా
నిజం తెలిసి
చెప్పలేక
ఆకాశం
చూస్తున్నాయ్!

మయకోవస్కీ

నా కాలం గురించీ, నా గురించీ నేనే చెపుతున్నా

(1969 జూలై 19 సోవియట్ మహాకవి వి. వి. మయకోవస్కీ 76 వ జన్మదినోత్సవం సందర్భంగా "సోవియట్ భూమి" సౌజన్యంతో ఈ క్రింది వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం. —సం॥)

"మయకోవస్కీని మొదటి సారి చదివినప్పుడు నాకు కలిగిన అనుభవం, ఆకాశాన్ని మెరుపులు చీల్చడం చూచినప్పటి లాంటిది. ఆ తిరుగుబాటు, ఆ ఉత్తేజం, ఆ ఉరుములు, ఆ జ్వాల .. అన్నీ కొత్తవే అప్పుడే నా మనస్సులో శాశ్వతంగా విప్లవమూ, మయకోవస్కీ ఒకటిగా రూపొందడం జరిగింది."

—జూలియన్ టూవిమ్, పోలిష్ కవి.

వ్లాదిమిర్ మయకోవస్కీ ఎట్టుమని 37 సంవత్సరాలు కూడా బతకలేదు. అలెగ్జాండర్ పుష్కిన్ కన్న ఒక్క యేడాది తక్కువ. తన విషాద మరణానికి అరేళ్ళ ముందు "జూబిలీ" అనే గీతంలో మయకోవస్కీ, పుష్కిన్ కవి కంఠ నిగ్రహంతో ఇలా అన్నాడు:

"త్వరలో
నేను మరణిస్తాను,
మూగ పోతాను,
మరణించిన తర్వాత
మనం ఇద్దరం ఒకరి ప్రక్క ఒకరు
ఇంచుమించు దగ్గరగా నిలుస్తాం
"ఎ" అనే అక్షరం కింద నువ్వు!
"మ" అనే అక్షరం కింద నేను"

మాస్కో నగరంలోని కేంద్ర గోర్కీ పీఠిలో పుష్కిన్, మయకోవస్కీ చాకుల దగ్గరదగ్గరలోనే ఉన్నాయి.

నా పిట్టకు నాకు, మాస్కో భూగర్భ రైలు మార్గంలోని స్టేషన్ లన్నింటిలోనూ అందమైనది మయకోవస్కీ పేరు గలిగిన ఒక్కటే అనిపిస్తుంది. ఇది పుష్కిన్ పీఠికి ఎంతో దూరంలోలేదు

సోవియట్ గ్రంథ విక్రయసంస్థ ప్రకారం పుష్కిన్ గ్రంథాల తర్వాత మయకోవస్కీ రచనలే ఎక్కువగా అచ్చుకావడం, తద్వారా కావడం జరిగింది

కార్జియా రిపబ్లిక్‌లోని బాగ్దాదీ అనే చిన్న గ్రామానికి సోవియట్లు అధికారంలోకి వచ్చిన తర్వాత "మయకోవస్కీ" అని పేరు మార్చారు. ఆ గ్రామం పట్టు కొండలు జేగురు రంగు లోయలనిండా ద్రాక్షతోటలు. ఐసిన్ ట్సార్కీ అనే కొండవాగు మయకోవస్కీ గ్రామంగుండానే ప్రవహిస్తుంది.

రష్యా చాలా దూరం కొండ కనుమలకీ, మంచులకీ అవతల.

బాగ్దాదీ గ్రామంలో ఒక అరణ్యవాసి కుటుంబంలో మన భావ కవి 1893 లో జన్మించారు. అతని తండ్రికి కోపం వచ్చినా పట్టలేదు సంతోషం వచ్చినా పట్టలేదు అనుకు గొంతుక పెద్దది. అత్యాయత గొప్పది

మిగిరినవాళ్ళకంటే కవుల దృష్టి సూక్ష్మతరమైనది కాబట్టి చిన్ననాటి దృశ్యాలూ, సంఘటనలూ కవుల మనస్సులో చిరస్థాయిగా ఉంటాయి.

పెద్దవాడయ్యాక వ్రాసిన "నేను ప్రేమిస్తున్నా" అనే ఒక గీతంలో మయకోవస్కీ చిరునవ్వుతో తన బాల్యాన్ని ఇలా స్మరిస్తున్నాడు.

"సూర్యుడు చూశాడు,
తలపోశాడు వింతగా!
"నలుసులాగ నాకు సరిగా
కనబడనే లేదే వీడు!
"అయినా ప్రయత్నిస్తున్నాను
వీడి చిరుగుండెలు కొట్టు
కుంటున్నాయి!"

చదవడం సరిగా రాకముందే సాహిత్యంతన జీవితంలో ఒక భాగమయిందిమయకోవస్కీకి తల్లి అలెగ్జాంద్రా అలెక్సేవ్నా చదువుతూవుంటే

మహాకవి: మయకోవస్కీ

రచన: అలెగ్జాండర్ నెప్రెరెంకో

అనువాదం: శ్రీ శ్రీ

వినేవాడు. ఏకాంతమైన కొటుక కట్ల ఆమెవి మనిషి చిన్నదే కాని చూపులు తీవ్రమైనవి. పుష్కిన్ మహాకవిపట్ల అందరికన్నా ఎక్కువ ఎరిదయం కురిరింది మయకోవస్కీకి. ఇది యావజ్జీవితమూ అతణ్ణి అంటిపెట్టుకొనే ఉంది.

"నా కాలం గురించీ నా గురించీ నేనే చెపుతున్నా" అనే స్వీయ చరిత్రాత్మక ఖండికలలో మయకోవస్కీ నిషిద్ధ విప్లవగేయాల ద్వారా తనకు విప్లవ దృక్పథం అలవడింపని తెలియ జేశాడు. అనాటినుండీ "కవిత్వమూ విప్లవమూ ఒకటిగా నా మనస్సులో అల్లుకుపోయాయి." విప్లవమూ కవిత్వమూ అతనికిజీవితాన్ని పాలించాయి తన జీవిత సర్వస్వాన్నీ వాటికే అతను అంకితం చేశాడు.

* * *

సోవియట్ కవిత్వ రారాముందరంలో మయకోవస్కీది అగ్రస్థానమే ఈనాడు అందరూ అంగీకరించారు కాని హటాత్తుగా అతను విప్లవ మహాకవి కాలేడు కవితా శిల్పాన్ని చేబుకోవడానికి ఆతడెన్నో కష్టాలు పడ్డాడు. ప్రాచీన సాహిత్యం, ముఖ్యంగా బ్లాక్, పుష్కిన్‌ల రచనలు అతణ్ణి విశేషంగా ప్రభావితం చేసినప్పటికీ మొట్టమొదటిసారి (1913 లో) కవితా వ్యాసంగం ప్రారంభించినప్పుడు సంప్రదాయ విరోధిగా సాహిత్య రంగంలో అడుగు పెట్టేడు. ఔను. అతని కొలి గీతాలలో వెనుకటి తరాల కవులను అవహేళన చేసే పోకడలు ఎన్నో ఉన్నాయి.

"నాకు తెలుసు
నా చెప్పులో ఒకమేకు గుచ్చు
కొంటోంది
అది గెథే భావనా శక్తికన్నా
భయంకరమైనది"

ఈ "చెప్పులో రాయి" భావాన్ని చాలా సందర్భాలలో వ్యక్తిగతంగా కనిపించే గీతాలలో మయకోవస్కీ తెలియజెప్పినప్పటికీ ఆ వెంటనే ఇలా అంటాడు.

"నేనుచేసిన, చేయబోయిన వాటి
అన్నిటికన్నా మిన్న
ప్రాణంతో స్పందించే ఒక
అల్పాల్ప జీవి"

మనుష్యుల మూలత్వంలోను, ప్రాణుల సజీవత్వంలోనూ తను తాను చూచుకొనే ఈ చైతన్యమే, విప్లవాత్మకమైన విస్ఫులింగ ప్లావిత శక్తుల విస్ఫురణలో తన "వ్యక్తిత్వాన్ని" చుట్టూవున్న మానవ సముద్రంలో ముంచివేసి అతనిచేత ఈవిధంగా వ్రాయించింది.

"అదిగో ఆకలితో ఎదురు తిరిగిన
జనసంఘాల అగ్రస్థానాన
మానవులదూరదృష్టి కుంచించుక
పోయినచోట
విప్లవ కంటక కిరీటంలో
1916 ముందుకు చొరుచుకు
రావడం చూస్తున్నాను
మీ అందరి మధ్య నేను
దాని ప్రవక్తని నేనే!
ఎక్కడెక్కడ బాధ ఉందో
అక్కడక్కడ నే నున్నాను
కార్చిన ప్రతి కన్నీటి బిందువులో
నన్ను నేనునిలువ వేసుకున్నాను"

* * * *

మయకోవస్కీ 25 అక్టోబరు 1917 తన జీవితంలోకల్లా మరపురాని దినం అంటాడు ఆ రోజున, సోవియట్ విప్లవపు మొట్టమొదటి రోజున అతడు స్మోల్నీకి వెళ్లి లెనిన్‌ను చూశాడు.

అక్టోబరు విప్లవపు ప్రత్యక్ష ప్రభావంతో అతడు వ్రాసిన ప్రత్యక్షరమూ ఉత్సవోత్సాహంతో రింగు రింగు మంటుంది.

విప్లవానంతర కాలంలో అతడు వ్రాసిన కవిత, అట్టోబరు విజయాన్ని సాధించిన విప్లవ ప్రజానీకపు పనికార్యాలను కొనియాడే భావగీతాలు, డైరీలు, ఈ ప్రజల విప్లవ శక్తులు సాయుధ ప్రతిఘటనను చిన్నాభిన్నం చేశాయి. విశాలాన్నీ, క్షామాన్నీ జయించాడు. సోషలిజం వైపుగా తడుగులేని ముందడుగు, ఇవే మయకోవస్కీ తన కవిత్వంలో కన్నులకు కట్టినట్లుగా అభివర్ణించాడు.

మొక్కవోని "విప్లవనాయకుడు"గా మయకోవస్కీ తన కవిత్వపు రెక్కలను ఆకాశపు అంచులలోకి విప్పేడు. కంటికి కనిపించిన ప్రతి విషయమూ అతని కవితావస్తువయింది. ఇందు తెన్నో రచనా పద్ధతు లవలంబించారు. హేళన, జానగీతి, ప్రబంధం ఏవి వ్రాసినా అతని నిజాయితీ అందులో ప్రతిబింబించింది. మానవులకీ విప్లవానికీ ప్రతినిధిగా ఆయన నిలబడ్డాడు.

అట్టడుగు ఆగాధాలనుంచి
కష్టజీవులు కమ్యూనిజంలోని
కొస్తారు,
గనుల గర్భాలనుంచి
కొడవళ్ళలోంచి,
కార్ఖానాలనుంచి!
నేను సమున్నత కవితా శిఖరాల
నుంచి
కమ్యూనిజంలోకి దూకుతాను!
కమ్యూనిజం నాహృదయం,
అది వినా నాకు ప్రేమలేదు

పైవిధంగా అతడు "సృహోన్ముఖంగా" అనే గీతంలో వ్రాశాడు. "ఉద్బోధనంతో" అనే ఒక అసంపూర్ణగీతంలో భావి తరాల వారిని సంబోధిస్తూ యిలా అన్నాడు.

"నా పద్యాలనుంచి
ఒక్కగూబుల్ కూడా నాకు
దొరకలేదు.
వడ్రంగులు బల్లలూ,
కుర్చీలూ
మా యింటికి పంపడంలేదు
కాని నాకు కావలసినదంతా
ఒక చలువచేసిన చొక్కా
మాత్రం
మిగిలిన వంటేనా
నిజం చెబుతున్నా
అవంటే నాకు లక్ష్యంలేదు"

కవిగా మయకోవస్కీ నిజాయితీ సర్వసంపూర్ణమైనది అతని కవిత కదే శిఖరాయమానం. ఏదైనా కావాలని అరదారాహాన చేశాడంటే అందులో అతనికి పూర్తి విశ్వాసమున్నదన్నమాట.

మానవుణ్ణి హీనస్థితినుండి
విడుదల చెయ్యడానికి
నిర్మాణాలు చేసేవాళ్ళ
తుడిచే వాళ్ళ
మెరుగుపెట్టేవాళ్ళ పక్షాన
నిలబడతాను
ఇప్పుడు నా దంటూన్న
ఇక ముందు వచ్చేవారికి
మూడింత లవుతూన్న
స్వదేశంగురించి పాడుతాను.

ఎవరైనా ఒక విషయాన్ని నమ్మితే, వెనుకముందులేకుండా త్రికరణశుద్ధిగా దాన్ని ఆచరణలో పెట్టాలి. చూడండి ఈదిగువ పాదాలు

"ఎల్లప్పుడూ ప్రకాశించాలి
ఎల్లచోట్లా ప్రకాశించాలి
చిచ్చుచివరదాకా ప్రకాశించాలి
ఇదే నా మతం, మంత్రం
సూర్యుడిదీ యిదే!

అదీ మయకోవస్కీ వర్తమాన భావి కాల పౌరకర్తవ్యానికి ధారావాహిత్వం చేసిన వారసత్వం అతని సమస్త రచనల్లోనూ. "వ్లాదిమిర్ ఇల్యిచ్ లెనిన్" అనే చరిత్రాత్మక కావ్యంలోనైనా. "మంచిది" అనే ఆట్టోబరు కావ్యంలోనైనా, "మానవుడూ నేనూ అయిన కామ్రేడ్ నెట్టోకి" అనే విషాద కావ్యంలోనైనా "నా సోవియట్ పాస్‌పోర్టు లో నైనా సూర్యకాంతి ఉంది వెలుగుతుంది. లెనిన్ ఆశయాల ప్రకారం మన దేశంలో వికసిస్తూన్న నూతన సమాజం పట్ల అచంచల విశ్వాసం ఉంది

* * *

మయకోవస్కీ గురించి ఎంతయినా చెప్పవచ్చు అదో అంతంలేని విషయం. కార్మికులు, విద్యార్థులు మొదట అతని అనేక ప్రసంగాలు విదేశయాత్రలు. (ఈ యాత్రలలో అతడు సోవియట్ యూనియన్ గూర్చి యథార్థాలను వివరించేవాడు) బాలబాలికల కోసం వ్రాసిన పద్యాలు (పెత్యా కథ, దుక్కిద్నాయి, పలవని అబ్బాయి నీయ, సముద్రం గురించీ, దీపస్తంభం గురించీ వ్రాసిన పాటలు ఏమవాలి) ప్రకటనల కవిత్వం పోస్టర్ చిత్రాలు (మయకోవస్కీ మంచి చిత్ర లేఖకుడు. 1920 లో రోస్టా మాస్కోలోని పెద్ద పెద్ద షాపు కిటికీలలో ప్రచార సాధనాలుగా హేళన రచనలుగా ప్రదర్శించిన పోస్టర్లు, ("రోస్టా" అనగా రష్యన్ టెలిగ్రాఫ్ ఏజన్సీ. కిటికీలవద్ద ఇతని బొమ్మలు ప్రదర్శితమైనవి) ఇటువంటివే ఎన్నింటి గురించి అయినా వ్రాయవచ్చును మయకోవస్కీలో జీవితం ఒక జ్వాలలాగా ప్రజ్వలించింది. వి. ఐ లెనిన్ ఎన్నరదిన ప్రభుత్వంలో విద్యాశాఖ ప్రధానమంత్రి అయిన ఎ వి. లూనాచరస్కీ ఇలా వ్రాశాడు." ... మయకోవస్కీని స్వయంగా ఎరిగినవారికిగాని, సజీవద్వారా, రచనలద్వారా తెలుసుకున్నవారికిగాని అతనంటే జీవితం అని అర్థం. గంట కొట్టినట్లుండే అతని కంఠధ్వనిలోతీ జీవితాన్ని చూస్తాను నేను. అతను కావ్యగానం చేస్తున్నా. ఉన్నవిస్తున్నా అందులో క్రమబద్ధమైన ఒకలయ ఉంటుంది. ఈ ప్రశాంత వెనుకనే ఒక ఇంజను ఉంది. ఔను. ఇది తడుగులేని ఒక జీవశక్తి ఎల్లప్పుడూ అతని సంకల్ప బలానికి విధేయంగా ఉంటుంది. జీవితపు మహోన్నత రూపాలలో ఇకొకటి, మయకోవస్కీ పుస్తకాలలో ఎక్కడ తెరిచినా జీవితం ఒక వరదలాగా ముంచెత్తుతుంది. కదుతారహితమైన కాంతి రేఖ ఒకటి దానిలోంచి వెలువడుతుంది.

* * *

జీవితం! జీవితం! జీవితం!

మయకోవస్కీ జీవిత వర్ణనలో పదేపదే మరి మృత్యువు!

అమరకోటి అతి విషాదకరమైనదీ అతని మరణం. ఆత్మహత్య చేసుకున్నా రచన "అందరికీ" వ్రాసిన అతని ఆఖరిత్తరంలో "ప్రేమనొక జీవిత సర్వతాన్ని తాకి బ్రద్ధలైంది' అన్న ఒక గీత పాదంలో కేవలం వ్యక్తిగత కారణాలే తన దర్యకు దారితీయనీ చెబుతూ "లేపోన ఉద్యోగానాలు చెయ్యకండి" అన్నాడు అదే ఉత్తరంలో. "ఇది సరియైన పద్ధతికాదు (దీన్ని నేను సిఫారసు చెయ్యను. కాని నాకు మరో మార్గం లేకపోయింది" అన్నాడు.

మయకోవస్కీలో ఇంత విశాల పూర్వకమైన భావాలు కలిగించిన వ్యక్తిగత కారణాలేవో మనకి తెలుసు మనకి తెలిసినంతా అతని వ్యక్తిగత జీవితం అస్తవ్యస్తమూ అవ్యవస్థితమే లోకం చూస్తే ఏ కాలమయినా అని మాత్రమే విశ్రాంతి లేకుండా ఎంచేత అతని నరాలు అలిసిపోయాయని మనకు తెలుసు. వీధిలో నడుస్తున్నా, బిల్డింగ్స్ ఎక్కుతున్నా, రైలెక్కిందో ఉన్నా నిద్రపోతూ తన కవిత్వం మీదనే కృషి చేసేవాడు

* * *

మయకోవస్కీ మెట్రో (మాస్కో) స్టేషన్ మధ్యలేని ఉస్కుతో చేగాడు. ప్రచండమూ నిరాడంబర అమోఘమూ అయిన ఉస్కు నాణాల తయారీకికాదు తుప్పుపట్టి దానికి భయంలేదు

చిరకాలం మన్నిక గలిగిన ఈ ఉస్కు దూరదర్శనంలోని ద్యుద్దీపాలను ప్రతిబింబిస్తుంది. పైనిభూమిమీద లెనిన్ అనే మాస్కుడు. 1920 లో యారోస్లావ్ రైల్వేలైన్ మీదుగా 27 కిలో మీటర్ల దూరంలోవున్న గ్రామంలో మయకోవస్కీని చూడడానికి వచ్చిన లెనిన్ ప్రవాశిస్తాడు.

సోవియట్ ప్రజల దృష్టిలో గాంధీజీ

ఈ సంవత్సరం అక్టోబర్ రెండవతేదీన మేము భారతప్రజల జాతీయ విముక్తి ఉద్యమ అగ్ర నాయకులు మహాత్మా దేశభక్తులు మానవతావాది మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ శతాబ్ద్యుత్సవం జరుపుకో నున్నాం.

వలసపాడన వ్యతిరేకోద్యమం

భారత ప్రజల ఏకైక నేతకావడానికి పూర్వం, గాంధీజీ దక్షిణాఫ్రికాలో జాతిభేదానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమానికి, నాయకత్వం వహించాడు. దక్షిణాఫ్రికాలో, ఆయన తన దేశ వాసులకు మానవ సహజమైనప్రాథమిక హక్కులు నిస్పృహంచుటకై కానించిన సాహసోపేతమైన త్యాగమయమైన సంగ్రామానికి సుదూరప్రాంతమైన సోవియట్‌నుండి ప్రఖ్యాత రష్యన్ రచయిత, తత్వవేత్త లియోటాల్‌స్టాయ్ సమర్థన లభించింది. గాంధీజీ టాల్‌స్టాయ్ తన గురువుగాను, తనను టాల్‌స్టాయ్‌కి నిజమైన అనుచరుడనిగాను, చెప్పుకునేవారు

సోవియట్ ప్రజలమైన మా దృష్టిలో, బలోపేతమైన సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించడంలో గాంధీజీ గొప్పదనం ఇమిడి వున్నది అతడుద్యమానికి కొంతవరకు మహత్తర అక్టోబరు సోషలిస్టు విప్లవంనుండి ప్రేరణ లభించింది.

పేర్కొనదగిన ప్రత్యేకత

సామ్రాజ్యవాద వ్యతిరేక సంగ్రామానికి సామ్యూహ్యప్రజల్ని నిర్దయాత్మక శక్తిగా నిర్దారించడమే ఒకరాజకీయ నాయకుడిగా గాంధీజీలోని పేర్కొనదగిన ప్రత్యేకత, ఆవిష్కరణ, ఆయన ప్రజాసామాన్యపు భావాలను ఎదుగనుడు. కష్టజీవులైన భారతప్రజల మనోభావాలు గాంధీజీకి బాగాతెలుసు. ఆయన వారిని దేశస్వాతంత్ర్యానికి పోరాడవలసినదిగా ప్రోత్సాహపరిచాడు. ప్రజలతో సన్నిహిత సంబంధం పెట్టుకుని గాంధీజీ భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని నిజమైన ప్రజా ఉద్యమంగా రూపొందించగలిగారు.

మానవతావాదం న్యాయం-ఈ ఆదర్శద్వయంతో ప్రేరేపించబడటంచేత, గాంధీజీ జాతివివక్షను, ముఖ్యంగా అస్పృశ్యతను తీవ్రంగా నిరసించారు. అంతర్జాతీయవాదుడైనప్పటికీ అన్నిరకాల జాతి, వర్ణ విభేదాల్ని వ్యతిరేకిస్తాను గాంధీజీ ఈ సిద్ధాంతాల్ని మాకు పూర్తిఅనుకూలమని భావిస్తాను అస్పృశ్యతను నిర్మూలించమని గాంధీజీ ప్రజలను ఉద్బోధించారు. సమాజంలోని కొన్ని వర్గాలు అంటరానివిగా చూడబడటం భారతదేశానికి లజ్జాకరమైన విషయమనీ, దీనివల్ల దేశవిముక్తి పోరాటానికి తీరని అవరోధం కలుగుతుందనీ గాంధీజీ దృఢంగా హెచ్చరించారు. అంటరానితనానికి వ్యతిరేకంగా గాంధీజీనడపిన నిరాహారసంగ్రామం వలన ఆయనకు భారతీయుల సద్భావమే కాకుండా, మానవతావాదులందరి కృతజ్ఞత కూడా లభించింది

హిందూ ముస్లిమ్ ఐక్యతకై కృషి

వలసవాదులు, అంతర్గత అభివృద్ధి నిరోధక శక్తులు రెచ్చగొట్టిన హిందూ మహమ్మదీయ విద్వేషానికి వ్యతిరేకంగా గాంధీజీ నడపిన అనువను పోరాటాన్నీ కూడా మేమెంతో ప్రశంసిస్తూ వుంటాము వలసవాదులు పెతనానికి వ్యతిరేకంగా జరిగే సంక్షుణకు సమైక్యంగా సాయుధాలనే ఉద్దేశంతో ఆయన మత సామరస్యానికోసం కృషి చేశారు. హిందూ ముస్లిం ఐక్యత లేకుండా స్వరాజ్యం అసంభవమని ఆయన గాంధీజీ. నాకిలం వ్యతిరేకంగా మా ప్రజలు సల్పిన దీర్ఘకాల సంగ్రామాన్ని ప్రశంసించిన విషయం మా ప్రజల విజయంతోనే మానవసానికతకు నాకిమ్రమాదం తొలగుతుందని భావించినవిషయం సోవియట్ ప్రజలు దాన్ని కృతజ్ఞతాభావంతో స్మరించుకుంటూ వుంటారు

శతజయంత్యుత్సవ కార్యక్రమం

మా దేశంలో గాంధీజీపేర ప్రత్యేకతలో పుట్టిన ప్రస్తుతం సోవియట్ ప్రజలు ఆయన శతజయంత్యుత్సవ సన్నాహాల్లో నిమగ్నమై వున్నారు. ఈవుత్సవాలు జరుపుటకొరకు సోవియట్ విజ్ఞానపరిషత్ ఆధ్వర్యానఅఖిలయూనియన్ స్థాయి శాస్త్రవేత్తల జ్ఞానికసభ జరుపుతుంది గాంధీజీ అత్యుత్కర్ష మూడవ ప్రచురణ ఈ సంవత్సరంలో నే వెలువడుతుంది, మాస్కో, లెనిన్‌గ్రాడ్ తాష్కంట్ మిన్స్కు నగరాల్లో గాంధీజీకి శ్రద్ధాంజలి ఘటించేందుకు సభలు ఏర్పాటు చేయబడతవి గాంధీజీ పుస్తకసమస్యతితో అనేకవార్తాపత్రికలు ప్రత్యేకవ్యాసాలు ప్రచురిస్తవి మాస్కోలోని అత్యంత బృహత్ గ్రంథాలయాలు గాంధీజీ జీవితానికి, ఆయన కార్యకలాపాలకి సంబంధించిన పుస్తకాలను చిత్రాలను ప్రదర్శిస్తవి ఆయన చిత్రంతో ప్రత్యేక తపాలా బిళ్ళలు విడుదల చేయబడతవి.

(హిందీ నుండి శ్రీ కొడాలి ఉమా మహేశ్వరరావు ఆంధ్రీకరణ)

గ్రంథ సమీక్ష

హరి విల్లు

ద్వివేదుల విశాలాక్షి

196 పేజీలు : వెల 2/-

యం శేషావతారం అండ్ కో

మచిలీపట్నం, మద్రాసు, నిజాంప్రాదాదు

నెలకు నాలుగు నవలలు, (లేక కథానికా సంపుటాలు విధిగా ప్రచురించ తలపెట్టిన ప్రచురణకర్తలు లబ్ధప్రతిష్టులైన రచయితలను, రచయిత్రులను సహకారంగానే రచనల కోసం అర్థిస్తారు. వచ్చిన అవకాశాన్ని వారూ జారవిడువక ఏదో వ్రాసి సంపుతారు వీరూ ప్రచురిస్తారు. అదుగో అలా వచ్చిన ఎమెస్కో వారి పాకెట్ నవల్లో యిదొకటి ఏ నవల రాయాలన్నా జీవిత అధ్యయనానికి సంపుటనల, సన్నివేశాల, విషయాల, విశేషాల సేకరణకీ కొంతకాల వ్యవధి అవసరం. ఆ వ్యవధిని వారి కివ్వకుండా రచయితల వెంటపడితే, వారి కలాలనుండి జాలువారే రచనలు యిలాగే వుంటాయి

మధ్య తరగతి కుటుంబీకులు, విలువలు మారిన ప్రస్తుత సమాజంలో ఏదీ పాట్లను మిక్కిలి సమర్థతతో చిత్రించిన "మారిన విలువలు" రచయిత్రి కలం నుండి వెలువడిన రచనేనా అనిపించే నవల హరివిల్లు.

రోడ్డు మధ్యగా ఉన్న రాయిని, కాళ్ళకి తగిలి ఎవరేనా పడిపోవచ్చని తీసి ఎక్కడా పారవేయాలని వినిరేసే అది అటు పక్కగా వచ్చిన యింకెవరికో తగులుతే, ఆ పని కావాలని చేసింది కాకపోయినా చేసిన పని పరిణతం కళ్ళ ఎదుట ఉన్నప్పుడు, ఎందుకొచ్చిన బెడద అని ఏమీ ఎట్టనట్టు తప్పుపోలేక డబ్బుకు యిచ్చుకుంటిలేని కృష్ణ రింగి, మువ్వ, వంకజం, రుక్మిణి-అనే స్త్రీలకు చేయబోయిన నహాయాలు. పొందిన దూషణ భూషణ తిరస్కారాలే ఈ నవల యితివృత్తం

సరదాగా, సాయిలా పాయిలాగా, కాలక్షేపంకోసం, 'మారిన విలువలు' రచయిత్రి ఎమెస్కో వారికోసం వ్రాసియిచ్చిన నవల హరివిల్లు.

హిమబాల-ఏకాంగురు మరుగుజ్జులు

అమర చిత్ర కథ-10 : వెల 75 పైసలు

ఇండియా బుక్ హౌస్ 240, దాదాభాయి నౌరోజీ రోడ్డు, బొంబాయి - 1.

బాల బాలికలకోసం ప్రపంచ సాహిత్యంలో ఆణిముత్యాలవంటి కథలనేరి అమర కథలుగా భారతీయ భాషల్లో అక్షరజీవంగా ప్రచురించటం ఎంతో అవసరం.

ఆ అవసరాన్ని ఇండియా బుక్‌హౌస్ వారు తీర్చ పూనుకున్నందుకు అభినందనీయులు.

స్నోవైట్ (హిమబాల) అండ్ సెవెన్ డ్వార్ఫ్స్ (ఏడుగురు మరుగుజ్జులు) అన్నది ప్రస్తుత చిత్రకథ హిమబాల నవతితల్లి మత్సరానికి గురై, అడవుల్లోకి వారితో. నానాబాధలూ పడటం, ఏడుగురు మరుగుజ్జులు ఆమెకు సహాయపడటం, నవతితల్లి విషప్రయోగపరిణామం గాఢనిద్రా నరవశురాలవటం, మరో దేశ రాజకుమారుడైన ఆమెనుగాఢంగా ముద్దుపెట్టుకోటంతో ఆమెకు తెలివి రావటం తర్వాత వారిద్దరూ వివాహం చేసుకొని సుఖంగా ఉండటం, నవతితల్లి ఉన్మాదిని అవటం రంగురంగుల బొమ్మల్లో, తెలుగు శీర్షికల్లో చిత్రింపబడ్డాయి

తెలుగు బాలబాలికలకొక వరప్రసాదం

— ఆరోరా

విషాదం

(నాటిక)

వెల. రు. 2.00

రచన రాదకొండ విశ్వనాథశాస్త్రి

ఒంటరిగా స్త్రీ కనిపిస్తే హీరోల్లా పోజులు పెట్టి ఏడిపించుటయే విద్యార్థులవర్తనము. వారే సంఘంలో వలుకుబడి గలిగిన వారి బిడ్డలయితే వట్టాన్నికూడా లక్ష్యపెట్టని రోజుల్లో చిత్రీకరించిన నాటిక విషాదం

నాటికలో చిత్రీకరించిన సబ్ ఇన్‌స్పెక్టర్ పాత్ర ఉన్నతమైనది అయితే అటువంటివాడు నిజంగా సమాజంలో ఎందరున్నారన్నది పెద్ద క్వెశ్చెన్‌మార్క్. ఈ నాటికలోని విద్యార్థుల పాత్రలు కొన్నిచోట్ల బాగుగా మనం చూడగలుగుతామన్నా ఆశ్చర్యపడవలసింది లేదు

ఈ నాటికలో స్త్రీ పాత్రతోపాటు మొత్తం 8 పాత్రలున్నవి.

ఓ చెట్టు రెండు పువ్వులు

(నాటకం)

మూల్యం - రు 2.00

రచయిత, గొల్లపూడి మారుతీరావు.

ఆర్థికంగా క్షీణించిన కాపురమొకటి నాదల్నిచరచిపోడానికి తెచ్చిపెట్టుకున్నవంతో వంతో ఉల్లాసంతో గడిపేకాపరం మరొకటి మొదటివారు డ్రాయింగ్ మాస్టర్ దంపతులైతే రెండవవారు స్టేషన్ మాస్టర్ రామానుజం. దంపతికి నలుగురు సంతానం, రామానుజానికి ఇరువురు. వీళ్ళ పిల్లలూ వాళ్ళపిల్లలూ ప్రేమించుకోవడం సంతానాన్ని కనే సమస్యలపై ఆ ప్రేమలు మూడు ముళ్ళదాకా రాక వచ్చిన విభిన్న దృక్పథాల పర్యవసాన ఫలితంగా పోవడం జరుగుతుంది. తుదకు ఒక వివాహం మాత్రం జరుగుతుంది.

రచయిత అనేక క్లిష్ట సమస్యలను తమాషాగా పరిష్కరిస్తూ నాటకాన్ని చాలా సాఫీగా నడిపారు. అన్ని పాత్రలలోకి రామానుజం. గీత పాత్రలు ఉదాత్తమైనవి. నాటకంలో ప్రత్యేకించి సంభాషణలు బాగున్నవి రెండు స్త్రీ పాత్రలతోనహా మొత్తం కి పాత్రలతో నాడిన ఈ నాటకం చదవతి చిన్న కుమారుడు సత్యం పాత్ర హాస్యస్ఫోరకంగా వుంటుంది.

పై రెండు పుస్తకాల ప్రచురణకర్తలు, అరుణా పబ్లిషింగ్‌హౌస్, ఏలూరురోడ్ విజయవాడ-2.

— మ సు రా

స్వీకారం

హంపీ కన్యలు

చలం

పుటలు 148 . : వెల: రు. 2/-

స్నేహబంధం

అంగర వెంకటసత్యనారాయణరావు

పేజీలు 184 .. వెల: రు. 2/-

శారదరాత్రులు

వేదుల శకుంతల

181 పేజీలు :: రెండు రూపాయలు

* * *

బ్రతుకు బొంగరం

రావులపాటి సీతారామారావు

212 పేజీలు :. రెండు రూపాయలు

పై నాలుగూ ఎమెస్కో ప్రచురణలు

పబ్లిషర్సు, మద్రాస్, నిజాంప్రాదాద్

* * * *

జ్వలిత జ్వాల (నాటిక)

చింతపల్లి హనుమంతరావు

పుటలు : 38 వెల : రు. 1.25

* * * *

దేశదిమ్మరి (నాటిక)

పొట్లూరి నాగేశ్వరరావు

30 పేజీలు వెల రు. 1.25

జీవితాలు (నాటిక)

కారెపు అన్నపూర్ణస్వామి

48 పేజీలు: రు. 1 25

* * *

ప్రజారాజ్యం (నాటిక)

పి. బి. శామ్యూల్

32 పేజీలు రు. 1.25

* * *

పశ్చాత్తాపం (నాటిక)

నిట్టల శర్మన్నరావు

40 పేజీలు రు. 1.25

* * *

పై 5 నాటికలకు:

ఉదయసాహితీ పబ్లికేషన్స్,

మహంతిపురం, విజయవాడ-1